సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 305 పేజీలు: 6 శుక్రవారం 21-3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..
అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.
ఎడిటర్. 89193 45606

# ఉభయ సభల్లో తీర్మానంపై 'హైడ్రామా'

- మండలిలో వైసీపీ సహాయ నిరాకరణ
- తీర్మానానికి చైర్మన్ మోషేన్ రాజు 'నో'!?
- నివేదికను తాను చదవాలని పట్టు
- చర్చ కూడా జరపకుండా వాయిదా
- మండలిలో వైసీపీకే మెజారిటీ
- తీర్మానం ఆగిపోతే వర్గీకరణకు బ్రేకులే
- దీంతో వ్యూహం మార్చిన పాలక పక్షం
- అసెంబ్లీకి నివేదిక సమర్పణ, లఘు చర్చ
- సిఫారసుల సారాంశం జాతీయ కమిషన్‌కు!



అమరావతి : ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ఆమోదించింది. దీనిని అసెంబ్లీ, శాసనమండలిలో ప్రవేశపెట్టి... తీర్మానం ఆమోదించి కేంద్ర ఎస్సీ కమిషన్ ఆమోదం పొంది పకడ్బందీగా వర్గీకరణ అమలు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. "ఇది చరిత్రాత్మకం అవుతుంది. అసెంబ్లీ తీర్మానాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపిద్దాం. కమిషన్ అనుమతితో మరింత చట్టబద్ధత వస్తుంది" అని బుధవారం చంద్రబాబు పార్టీ నేతలతో అన్నారు. దీంతో... గురువారం ఉభయ సభల్లో వర్గీకరణపై తీర్మానం ప్రవేశపెట్టడం ఖాయమని అంతా భావించారు. అసెంబ్లీలో తీర్మానం అమలుకు ఎలాంటి అడ్డంకీ లేదు. కానీ మండలిలోనూ సాఫీగా సాగడం ముఖ్యం. దీంతో... ప్రభుత్వం తరఫున కొందరు ప్రతినిధులు బుధవారమే మండలి చైర్మన్ మోషేన్ రాజును కలిశారు. 'ఎస్సీ వర్గీకరణపై మండలిలో తీర్మానం ప్రవేశపెడతాం. దీనికి ఆమోదించండి' అని కోరారు.



# సూర్యాపేటలో కేటీఆర్ భారీ రోడ్‌షో..

## రోడ్డుకిరువైపులా జనం..

## గులాబీ నేతకు ఆత్మీయ స్వాగతం

- సూర్యాపేట పట్టణంలో కేటీఆర్‌కు జన నీరాజనం
- అడుగడుగునా సమరోత్సాహం
- కాంగ్రెస్‌పై కనిపించిన కసి
- కదంతొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు
- కేటీఆర్ రాకకోసం ఎదురుచూపు
- ఆప్యాయంగా కేటీఆర్ పలకరింపు

నలభై డిగ్రీల ఎండలోనూ.. వెల్లువలా తరలివచ్చిన జనం, హోరెత్తిన నినాదాలు, అభిమాన నాయకుడిని చూసేందుకు మిద్దెలు మేడలెక్కిన మహిళలు, వాహనం వెంట ఉత్సాహంగా పరుగులు తీసే కార్యకర్తలు.. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభ సందర్భంగా సూర్యాపేటలో గురువారం కేటీఆర్ పర్యటన దృశ్యాలివి.. ఇది ఉద్యమసమయం కాదు. ఇపుడు ఎన్నికలు లేవు. పార్టీ అధికారంలో లేదు.. అయినా అదే జనం..

2లో

# ముదిరిన బెట్టింగ్ వ్యవహారం..



- బెట్టింగ్, జూదం, క్యాసినో యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారంటూ మియాపూర్‌వాసి ఫిర్యాదు
- విష్ణుప్రియ, రీతూచౌదరిని ప్రశ్నించిన పంజగుట్ట పోలీసులు
- 41 సీఆర్పీసీ నోటీసులు జారీ.. మళ్లీ 25న రావాలని ఆదేశం
- తెలియక చేశా.. తప్పు తెలుసుకుని ఆపేశా: ప్రకాశ్‌రాజ్
- నైపుణ్య ఆధారిత ఆటలకే విజయ్ దేవరకొండ ప్రచారం చేశారని ఆయన బృందం స్పష్టీకరణ

ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, క్యాసినో యాప్‌ల ప్రచారానికి సంబంధించి.. సినీ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, నిధి, అగర్వాల్, ప్రణీత, అనన్య నాగళ్ల సహా 25 మంది సినీ, టీవీ ప్రముఖులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మియాపూర్‌కు చెందిన ఫణీంద్రశర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు

2లో



# వరుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

- ఎసి సద్దాంగా ఊహించుకున్న జగన్
- అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం
- జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు

విజయవాడ: వైసీసీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ..




# బండి సంజయ్‌కు బిగ్ రిలీఫ్..

## ఆ కేసు కొట్టేసిన హైకోర్టు

హైదరాబాద్: హైకోర్టులో బండి సంజయ్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది. 2020 నవంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారం సందర్భంగా

2లో



# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అభినందనలు తెలిపిని పవన్ కళ్యాణ్



# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ నెత్తుటిధార

- బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో వేర్వేరు ఎన్‌కౌంటర్లు
- కనీసం 30 మంది మావోయిస్టుల మృతి
- మావోల కాల్పుల్లో ఒక జవాను వీరమరణం

న్యూఢిల్లీ: మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వారికి కంచుకోట అయిన ఛత్తీస్‌గఢ్ మరోసారి రక్తమోడింది. బస్తర్ అడవుల్లో నెల రోజులుగా నిశ్శబ్ద వాతావరణం ఉండగా గురువారం ఒక్కసారిగా తుపాకులు గర్జించాయి. బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కనీసం 30 మంది మావోయిస్టులు మరణించారు. దంతెవాడ, సుక్మా జిల్లాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పశ్చిమ బస్తర్ డివిజన్‌కు చెందిన మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్‌జీ, టాస్క్‌ఫోర్స్,

2లో

# సెల్ టవర్లకు త్వరితగతిన కనెక్షన్లు ఏర్పాటు చేయండి

**అటవీ అనుమతులకు ప్రత్యేక డిఎల్ సి**

**నెట్ వర్క్ సంస్థలకు కలెక్టర్ ఆదేశం**



పాడేరు, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: జిల్లాలో సెల్ సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగు పరచాలని, నిర్మాణాలు పూర్తైన సెల్ టవర్లకు ఆప్టికల్ ఫైబర్ లైన్లు వేసి కనెక్షన్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నెట్ వర్క్ సంస్థలను ఆదేశించారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ నెట్ వర్క్ సంస్థలతో జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, సెల్ టవర్ల కోసం అనేక గ్రామాల నుండి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ముందుగా మంజూరైన సెల్ టవర్లను పనిచేసే స్థితికి తీసుకు రావాలని ఆదేశించారు. కొన్ని చోట్ల రహదారి సౌకర్యం లేనందున సెల్ టవర్ స్థలాన్ని మార్చాలని అడుగుతున్నారని, దీనిపై నెట్ వర్క్ సంస్థ, రెవిన్యూ, అటవీ శాఖలు జాయింట్ సర్వే నిర్వహించి ఫీజిబిలిటి పరిశీలించాలని, ఒకవేళ మార్చవలసి వస్తే మంజూరైన గ్రామంతో పాటు ఎన్ని గ్రామాలకు సెల్ సిగ్నల్ వస్తున్నది, ఎన్ని కుటుంభాలు లబ్ది పొందుతున్నదీ సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించారు.

బిఎస్ఎన్ఎల్ కు మంజూరైన **941** సెల్ టవర్లకు **604** పూర్తయ్యాయని, మిగిలిన **337** ప్రాంతాలలో సెల్ టవర్ల నిర్మాణం పూర్తినప్పటికీ ఆప్టికల్ ఫైబర్ కనెక్షన్లు ఇవ్వలేదని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఐతే పూర్తైన **604** లో కొన్ని పని చేయటం లేదని ఫిర్యాదులు అ0దుతున్నందున వాటి జాబితా అందజేస్తామని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటె వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని స్పోచించారు. జియో నెట్ కు సంబంధించి **520** టవర్లు మంజూరు కాగా **437** పనిచేస్తున్నాయని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నందున వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎయిర్ టెల్ నెట్ వర్క్ కు సంబంధించి **139** మంజూరు కాగా **130** పూర్తయ్యాయని అందులో **76** పని చేస్తున్నాయని మిగిలిన వాటికి వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. వీటన్నిటినీ వర్షాకాలం ముందుగానే మే నెలాఖరులోగా పూర్తీ చేయాలని ఆదేశించారు. సెల్ టవర్ల నిర్మాణంలో ఎక్కడైనా అటవీ అనుమతులు అవసరం ఉంటె వాటి పరిష్కారానికి ప్రత్యేక డిఎల్ సి ని ఒక వారంలో నిర్వహించి క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రహదారి సదుపాయం లేక సెల్ టవర్ల నిర్మాణాలు ఆగిన గ్రామాలు అక్కడి జనాభా ప్రాతిపదికన ఎన్ఆర్ఇజిఎస్ కింద రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గల **4500** గ్రామాలు సెల్ సిగ్నల్ ఫరిదిలోకి రావాలని, సెల్ సిగ్నల్ లేని గ్రామాలను గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎపి ఫైబర్ జిల్లా ప్రతినిధి నాయుడు, జియో ప్రతినిధి సత్య ప్రసాద్, బిబిఎన్ఎల్, బిఎస్ఎన్ఎల్, ఎయిర్ టెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు.

# సూర్యాపేటలో కేటీఆర్ భారీ రోడ్‌షో..

అదే ఉత్సాహం. అదే స్ఫూర్తి.. సభలో ప్రసంగానికీ అదే రెస్పాన్స్! మాట మాటకు చప్పట్ల హోరు. ఎందుకింత ఆదరణ? ఎందుకింత ఆరాటం? జవాబు ఆ సభలోనే దొరికింది. ఓ ప్లకార్డు పట్టుకొని కూర్చున్న మహిళ తనలో తానే కన్నీరుమున్నీరవుతున్నది. కుమిలి కుమిలిపోతున్నది. నీళ్లు రాక పంటలెండిన దుఃఖం ఆమెలో పొంగిపొర్లుతున్నది. ఆమె పట్టుకున్న ప్లకార్డు మీద 'సేవ్ తెలంగాణ.. రామన్నా!' అని ఆర్తిగా రాసి ఉంది. రాష్ట్రంలో వర్తమానం ఏమిటో.. భవిష్యత్తు ఏమిటో ఆ ఒక్క దృశ్యమే చెప్తున్నది!!!నల్లగొండ ప్రతినిధి, మార్చి 20(నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూర్యాపేట పర్యటన జనం జేజేలు%ౌ% క్యాడర్ కేరింతలు%ౌ% అభిమానుల ఎదురుచూపులు.. యువత ఉత్సాహం నడుమ ఆద్యంతం నూతనోత్సాహంతో సాగింది. దారిపొడవునా పార్టీ నేతలు, శ్రేణులతో పాటు సామాన్య జనం సైతం కేటీఆర్ రాక పట్ల అమితాసక్తిని చూపారు. ఇక సూర్యాపేట పట్టణంలోనైతే పట్టణ ప్రజల ఆత్మీయ పలకరింతలకు కేటీఆర్ అభివాదం చేస్తూ, నమస్కరిస్తూ ముందుకుసాగడం ఎంతగానో ఆకట్టుకుంది.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ నెత్తుటిధార



(మొదటి పేజీ తరువాయి)

సీఆర్‌పీఎఫ్‌కు చెందిన సుమారు 700 మంది భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఉదయం 7 గంటల సమయంలో మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. కాల్పుల అనంతరం ఘటనాస్థలిలో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టగా మధ్యాహ్నం సమయానికి 18 మంది మావోయిస్టుల మృతదేహాలు లభించగా, సాయంత్రం 6 గంటల సమయానికి ఈ సంఖ్య 26కు చేరింది. ఘటనా స్థలం నుంచి భారీ ఎత్తున ఏకే 47, ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ ప్రకటించారు. మావోయిస్టుల కాల్పుల్లో ఒక జవాను వీరమరణం పొందినట్లు వెల్లడించారు. మావోల మృతదేహాలను జిల్లా కేంద్రమైన బీజాపూర్‌కు తరలించారు. మరో ఘటనలో కాంకేర్%–%నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో ఉత్తర బస్తర్%–%మాడ్ డివిజన్ కమిటీ సమావేశమైందనే సమాచారంతో రెండు జిల్లాల భద్రతా దళాలు కూంబింగ్ చేపట్టాయి. ఉదయం 8 గంటల సమయంలో మావోయిస్టులు తారసపడటంతో కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు కాంకేర్ ఎస్పీ ఇందిరా కల్యాణ్ ప్రకటించారు. భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ మృతులను నారాయణ్‌పూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ రెండు చోట్లా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కాగా, నారాయణపూర్ జిల్లాలో తుల్‌తులీ వద్ద మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు.

**టీసీఓఏను దాటుకుని..**

ఛత్తీస్‌గఢ్‌లో గతేడాది చివరి నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు భద్రతా దళాలు ఉధృతంగా దాడులు చేశాయి. ఈ దాడుల్లో జనవరిలో 50 మంది, ఫిబ్రవరిలో 40 మంది మావోయిస్టులు చనిపోయారు. అయితే మార్చిలో వేసవి రావడంతో ట్యాక్టికల్ కౌంటర్ ఆఫెన్సివ్ క్యాంపెయిన్ (వ్యూహాత్మక ఎదురుదాడులు, టీసీఓఏ) పేరుతో మావోలు ఎదురుదాడికి సిద్ధమయ్యారు. దీంతో గత నెల రోజులుగా నెమ్మదించిన భద్రతా దళాలు గురువారం దూకుడు కనబరిచాయి. దీంతో రెండు ఎన్‌కౌంటర్లలో 30 మంది మావోలు చనిపోయారు. మొత్తంగా ఈ ఏడాదిలో 120 మంది మావోయిస్టులు చనిపోవడం గమనార్హం.

**ఏడాదిలోగా మావోయిస్టురహిత భారత్: అమిత్ షా**

'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశగా భద్రతా బలగాలు మరో గొప్ప విజయం సాధించాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హర్షం వ్యక్తంచేశారు. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారని గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. నిషేధిత సీపీఐ(మావోయిస్టు) సభ్యులపై మోదీ ప్రభుత్వం అత్యంత కఠిన వైఖరి అవలంబిస్తోందని స్పష్టంచేశారు. లొంగిపోతే అన్ని రకాల వసతులు కల్పిస్తామని హామీ ఇస్తున్నా.. కొందరు లెక్కచేయడం లేదన్నారు. అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని, తగిన చర్యలు కచ్చితంగా ఉంటాయని హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి భారత్.. మావోయిస్టురహిత దేశంగా మారడం తథ్యమని అమిత్ షా పునరుద్ఘాటించారు. మరో ఏడాదిలోగా మావోయిస్టులను పూర్తిగా అంతం చేయబోతున్నట్లు సంకేతాలిచ్చారు. 2025లో ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 104 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. మరో 164 మంది లొంగిపోయారని పేర్కొంది. 2024లో 290 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించగా, 1,090 మంది అరెస్టయ్యారని, 881 మంది లొంగిపోయారని తెలిపింది. 2004 నుంచి 2014 వరకు పదేళ్ల వ్యవధిలో 16,463 మావోయిస్టు హింసాత్మక ఘటనలు చోటుచేసుకోగా, మోదీ సర్కారు వచ్చిన తర్వాత 2014 నుంచి 2024 దాకా వీటి సంఖ్య 53 శాతం తగ్గిపోయిందని, పదేళ్లలో కేవలం 7,744 హింసాత్మక ఘటనలు జరిగాయని హోంశాఖ స్పష్టంచేసింది. అదే సమయంలో మావోయిస్టుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భద్రతా సిబ్బంది సంఖ్య 1,851 నుంచి 509కు పడిపోయినట్లు తెలిపింది.

# ముదిరిన బెట్టింగ్ వ్యవహారం..

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు వీరిపై భారతీయ న్యాయసంహితలోని సెక్షన్ 318(4), 112 రెడ్ విత్ 49, తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఏ), 4 సెక్షన్లు, ఐటీ చట్టంలోని 66(డీ) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. సినీ ప్రముఖులు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఈ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని.. వారిని అభిమానించే యువత వారి మాటలు నమ్మి ఈ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయారని, ఇంతమంది నష్టపోవడానికి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫణీంద్రశర్మ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్‌యాపల వల్ల అనేకమంది పలు విధాల నష్టపోయారని.. ఆర్థిక ఇబ్బందుల పాలై ఆత్మహత్యాయత్నం కూడా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా బెట్టింగ్ యాప్‌ల గురించి యువత మాట్లాడుకునే సమయంలో విని, ఆకర్షితుడినై బెట్టింగ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ప్రయత్నించి.. బంధువులు సర్దిచెప్పడంతో ఆగిపోయానని ఫిర్యాదులో వివరించారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్, జూదం, క్యాసినో యాప్స్‌ను, వెబ్‌సైట్లను ప్రమోట్ చేస్తున్న 25 మంది సినీనటుల పేర్లనూ ఆయన ప్రస్తావించారు. సినీ ప్రముఖులతోపాటు.. వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల, బుల్లితెర ప్రముఖులు శ్రీముఖి, విష్ణుప్రియ, శోభా శెట్టి, టేస్టీ తేజ, రీతుచౌదరి, వర్షిణి సౌందరరాజన్, సిరి హన్మంతు, వాసంతి కృష్ణన్, అమృతచౌదరి, నయని పావని, నేహ, పండు, ఇమ్రాన్, యూట్యూబర్లు హర్షసాయి, భయ్యా సన్నియాదవ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సుప్రీత పేర్లనూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే.. ఈ వ్యవహారంపై విజయ్ దేవరకొండ టీమ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆయన 'ఆన్‌లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్'కు మాత్రమే ప్రచారం చేశారని, వాటికి అనుమతి ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఆయన ప్రచారకర్తగా పరిమితమయ్యారని స్పష్టం చేసింది. "ఆయన ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్‌గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రొడక్ట్‌కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్‌కు ప్రచారకర్తగా ఉంటారు. అలాంటి అనుమతి ఉన్న ఏ23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయన పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలిపింది. ఏ23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గత ఏడాది పూర్తయింది. ఇప్పుడు ఆ సంస్థతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. అక్రమంగా పనిచేస్తున్న ఏ సంస్థకూ ఆయన ప్రచారకర్తగా వ్యవహరించలేదు" అని విజయ్ దేవరకొండ టీమ్ స్పష్టం చేసింది. ఇదే కోవలో రానా టీమ్ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. "నైపుణ్య ఆధారిత గేమ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి రానా ఒక కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని గడువు 2017లో పూర్తయింది. చట్టబద్ధంగా అనుమతి ఉన్న వాటికే ఆయన ఆమోదం తెలిపారు.


# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)– 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే

పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.

# ఉభయ సభల్లో తీర్మానంపై 'హైడ్రామా'



(మొదటి పేజీ తరువాయి)

ఆయన అంగీకరించలేదని తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. 'కమిషన్ నివేదికను నేను చూడాలి. చదవాలి. ఇప్పటికిప్పుడు ప్రవేశపెట్టి తీర్మానం చేయడమంటే కుదరదు' అని పేర్కొన్నట్లు తెలిసింది. మండలిలో వైసీపీకే ఎక్కువ బలముంది. చైర్మన్ నియామకం కూడా వైసీపీ హయాంలోనే జరిగింది. దీంతో దాని వైఖరేమిటో పాలక పక్షానికి అర్థమైంది. అసెంబ్లీలో ఇలా.. మండలిలో అలా.. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో తీర్మానం ఆమోదించి... మండలిలో ఆగిపోతే దాని అమలుకు బ్రేకులు పడినట్లే. మండలిలో విషయం పెండింగ్‌లో ఉండగా.. వర్గీకరణ అమలు చేయడం కుదరదు. అందుకే శాసనసభలోనూ తీర్మానం ప్రవేశపెట్టలేదు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను సభ ముందుంచి, లఘు చర్చ మాత్రమే జరుపుతున్నట్లు అజెండాలో పేర్కొన్నారు. ఆ మేరకు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి నివేదికను సభముందుంచారు. దీనిపై సభ్యులు మాట్లాడారు. ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. అదే సమయంలో... ఈ నివేదికను మండలిలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. తీర్మానం ఆమోదించాలని కోరారు. అభ్యంతరాలు, అభిప్రాయాలు చెప్పాలని పదేపదే అడిగారు. వైసీపీ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు లేచి... దీనిపై చర్చించాలంటుండగానే, విపక్ష నేత బొత్స సత్యనారాయణ చెయ్యి ఊపుతూ ఆయన్ను ఆపేశారు. మరోవైపు చైర్మన్ దీనిపై చర్చ లేదని తేల్చేశారు. అప్పటికీ పండుల మాట్లాడుతుండగా 'మీరు చెప్పేది రికార్డుల్లోకి రాదు' అని స్పష్టం చేశారు. అనిత ప్రకటన చేస్తుండగానే సభను వాయిదా వేసి వెళ్లిపోయారు. అడ్డంకిని తొలగించే 'ఆర్డినెన్స్' రూటు... ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో మాత్రమే తీర్మానం చేసి... మండలిలో అడ్డంకి ఎదురై ఉంటే దీని అమలుకు ఆటంకాలు ఏర్పడేవి. వైసీపీ కుయుక్తిని గ్రహించిన పాలకపక్షం.. శాసనసభలోనూ తీర్మానం చేయలేదు. వెరసి... ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలుకు రంగం సిద్ధం చేసింది. కమిషన్ నివేదికను ఇప్పటికే సభకు సమర్పించిన నేపథ్యంలో... సిఫారసుల సారాంశాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు వివరించనున్నారు. అసెంబ్లీ ప్రొరోగ్ కాగానే ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ అమలు చేయాలని భావిస్తున్నారు.

సామాన్యుడి ఆయుధం T/AP/2024/0304/1072/41
3
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శుక్రవారం 21-3-2025

# డార్క్ డీల్స్ చిత్ర బృందాన్ని అభినందించిన కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్

## యువత మేలుకో వ్యసనాలకు బానిసలు కాకండి

## ఇటువంటి చిత్రాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి మంత్రి సుభాష్

## మంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన నిర్మాత కసునూరు మౌలాలి





చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 20 : కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తన సాంబార్లో సమీరా ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన ఓటిటి చిత్రం డార్క్ డీల్స్ యొక్క చిత్ర ట్రైలర్ ని గౌరవ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ గారు విడుదల చేశారు అనంతరం ట్రైలర్ చాలా బాగుందని యువత ఎంతోమంది డ్రగ్స్ కి అలవాటు పడిపోయి తమ యొక్క జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని యువత ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు ఈ సందర్భంగా చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిర్మాత కసునూరి మౌలాలి గారు మాట్లాడుతూ ఎంతో బిజీగా ఉన్నా తన అమూల్యమైన సమయాన్ని కేటాయించినందుకు గౌరవ మంత్రివర్యులు సుభాష్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తానని యువత ఇలాంటి మత్తుకి బానిస అవ్వకూడదని ఒక చిన్న మెసేజ్ ని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ ట్రైలర్ ని చూసి అభినందించినటువంటి గౌరవ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు యువత ఎంతోమంది ఈ మధ్యకాలంలో మాదక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని తమ యొక్క తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేస్తున్నారని మా యొక్క చిత్రం ద్వారా ఎంతో కొంత మార్పు చెందుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హీరోయిన్ తేజస్విని ఆశ ఉమా మరియు ఏడుకొండ సుధాకర్ పాల్గొన్నారు



# పేకాట స్థావరం పై దాడి

## ఎనిమిది మంది అరెస్ట్

పొన్నలూరు అస్త్రం ప్రతినిధి : గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. సంఘటనకు సంబంధించి పొన్నలూరు ఎస్సై హనుక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్సై కు రాబడిన సమాచారం మేరకు2025 మార్చి 20న మధ్యాహ్నం 12 గంటల సమయంలో పొన్నలూరు మండలంలోని భోగనంపాడు నందు పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 9430/- రూపాయలు నగదును స్వాధీనం పరుచుకొని వారి పై కేసు నమోదు చేసి వారిని కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా చట్టా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన పేకాట ఆడిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి



పొన్నలూరు అస్త్రం ప్రతినిధి: చేపల వేటకు వెళ్లి ప్రమాదవసత్తు నీటి కుంటలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి పొన్నలూరు ఎస్సై హనుక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పొన్నలూరు మండలంలోని చెన్నిపాడు గ్రామస్తుడైన నూక తోటి అంకమ్మరావు, పొన్నలూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన రెండవ తమ్ముడైన నూకతోటి చిరంజీవి(24 ) అతను పుట్టుకతో మూగ, చెవుడు అయినట్లు అతను తన తల్లితో పాటు చిన్న చిన్న కూలి పనులకు వెళ్తూ జీవిస్తున్నట్లు తెలిపారు. 2025 మార్చి 19 న ఉదయం 10 గంటలకు చేపలు పట్టుటకు గాను చేపలు పట్టే వల తీసుకొని చెన్నిపాడు గ్రామానికి ఉత్తరం వైపున ఉన్న పాలేరు వాగు వద్దకు వెళ్లి అక్కడ ఉన్న నీటి గుంటలో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు అందులో పడి చనిపోయినట్లు, ఆ విషయం తెలుసుకొని ఫిర్యాది ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి సవుపంచినామ నిర్వహించి పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చిరంజీవికి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డుతో సన్మానం

## హర్షం వ్యక్తం చేసిన గూడంశెట్టి రవికుమార్



పామూరు అస్త్రం మార్చి 20: పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత సీనియర్ అగ్ర కథానాయకుడు కొణిదల చిరంజీవి ఖాతాలో లైఫ్ టైం అఛీవ్ మెంట్ అవార్డుతో బ్రిటన్ పార్లమెంట్ లో జీవిత సాఫల్య పుష్కారంతో సత్కరించడం పట్ల చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవికి గ్రేట్ బ్రిటన్ రాజధాని లండన్ లో అక్కడ పార్లమెంటు సభ్యుల సమక్షంలో బ్రిటన్ ఎంపీ నృపేంద్ర మిశ్రా ఆధ్వర్యంలో హౌస్ ఆఫ్ కామన్స్ సభలో చిరంజీవి ని అవార్డుతో పాటు ఘనముగా సత్కరించారు చిరంజీవి సినిమాలు రాజకీయాలు తోపాటు బ్లడ్ ఐ బ్యాంకు ద్వారా సామాన్య ప్రజలకు అపర్ణ హస్తము అందిస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు గ తేడాది చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు ఏఎన్ఆర్ జాతీయ పుష్కారం ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవుట్ స్టాండింగ్ ఇన్ ఇండియన్ సినిమా గౌరవం దక్కిందని అన్నారు యూకే పార్లమెంటులో చిరంజీవికి ఘనముగా సత్కరించి అవార్డుతో సన్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సిపిఐ నేత మోరుబోయిన వెంకట కొండయ్య మృతి

## వెంకట కొండయ్య మృతి పార్టీకి తీరని లోటు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి, పి ప్రభాకర్

## నివాళులర్పించిన సిపిఐ నాయకులు





చంద్రశేఖరపురం అస్త్రం మార్చి 20 : చంద్రశేఖరపురం మండలంలోని నల్లమడుగుల గ్రామమునకు చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల సమితి మరియు జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ మోరుబోయిన వెంకటకొండయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, పి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ వై పెద్ద మస్తాన్ సిపిఐ నాయకులు వెంకట కొండయ్య పార్థివదేహాన్ని దర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనముగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసేవారని అన్నారు. ప్రజా సంఘాలు పార్టీలో వివిధ బాధ్యతలు నిర్వర్తించిన వెంకట కొండయ్య తన జీవితం మొత్తాన్ని పార్టీకి అంకితం చేశారని కొనియాడారు గత 25 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీలో ఉంటూ పార్టీ నిర్ణయాలకు అనుకూలంగా నడుస్తూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడని ఆయన మరణము కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని అన్నారు రైతు సంఘ ఉద్యమాలలో వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో అనేక పోరాటాలలో పాల్గొని ముందుండి నడిపించిన వ్యక్తి వెంకట కొండయ్య అని అన్నారు మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేసే వారని కొనియాడారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు నివాళు లులర్పించిన వారిలో సిఎస్పురం మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి ఎస్.కె వై పెద్ద మస్తాన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారావు, సూరిబాబు, మండల సిపిఐ నాయకులు రాగి గురవయ్య, ఎర్రబల్లి మౌలాలి తదితరులు పాల్గొన్నారు


# లైంగీక నేరాల నుంచి రక్షణ ఇచ్చేది ఫోక్స చట్టం

## న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా పోక్స చట్టంపై విద్యార్థుల కు అవగాహన



ఆస్రం న్యూస్, కనిగిరి: లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ నిచ్చే చట్టం పోక్సో యాక్ట్ అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు.గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నందు కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర నేతృత్వంలో పోక్సో చట్టం తదితర పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ న్యాయం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. చట్టాలపై అవగాహన ఎంతో అ వసరమని పోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ నిచ్చే చట్టం పోక్సో యాక్ట్ అని మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నందు కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర నేతృత్వంలో పోక్సో చట్టం మొదలు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ న్యాయం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. చట్టాలపై అవగాహన ఎంతో అ వసరమని పేర్కొన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. పోక్సో చట్టం ప్రకారం లైంగిక నేరాలకు పాల్పడే కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ పోక్సో చట్టంతో పాటు సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్ కు సంబంధించిన చట్టాలు శిక్షలు వివరించారు. అలాగే మోటార్ చట్టం,ఐ టి చట్టం,బాల్య వివాహల నిషేధ చట్టం పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి,ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, అధ్యాపకులు కిషోర్, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, విద్యార్థిని విద్యార్థులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. పోక్సో చట్టం ప్రకారం లైంగిక నేరాలకు పాల్పడే కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. పోక్సో చట్టంతో పాటు సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్ కు సంబంధించిన చట్టాలు వాటికి సంబందించిన శిక్షలు గురించి వివరించారు. అలాగే మోటార్ చట్టం,ఐ టి చట్టం,బాల్య వివాహల నిషేధ చట్టం పై విద్యార్థుల కు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో న్యాయవాది పాశం పిచ్చయ్య,కళాశాల డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి,ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, అధ్యాపకులు కిషోర్, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, విద్యార్థిని విద్యార్థులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 21-3-2025



# రెండు రోజులు బ్యాంకులు బంద్

## వరుసగా నాలుగు రోజులు నిలిచిపోనున్న బ్యాంకు సేవలు

చోడవరం అస్త్రం ప్రతినిధి : బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఏ)తో జరిగిన చర్చలు విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నెల 24,25 తేదీల్లో రెండు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగనున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ (యు.ఎఫ్.బి.ఎ) ప్రకటించిన నేపథ్యంలో ఆర్థిక రంగం స్తంభించిపోనుంది. ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొనున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. అన్ని కేడర్లలో ఉద్యోగ నియామకాలు, వారంలో ఐదు రోజులు పని దినాలు తదితర న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెకు దిగినట్లు బ్యాంకు ఉద్యోగుల సంఘం తెలియజేశారు.

# బట్టలు దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



చోడవరం అస్త్రం ప్రతినిధి : బట్టల దుకాణంలో బట్టలు దొంగిలించిన వ్యక్తిని చూడడం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు . సంఘటనకు సంబంధించి చోడవరం ఎస్ఐ జోగారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడికాడ మండలం సీరిజాం గధబూరు గ్రామానికి చెందిన వ్యక్తి పల్సర్ బైక్ పై వచ్చి చోడవరం లోని ఆర్టీసీ కాంప్లెక్స్ హౌ టు గెట్ ఎదురుగా ఉన్న బట్టలు దొంగతనం చేయగా షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి, గురువారం నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

రంపచోడవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బి యస్ కె)లో భాగంగా రంపచోడవరం టి. ఇ. ఐ. సి, ఏరియా ఆసుపత్రి వారు ప్రపంచ ఓరల్ హెల్త్ డే ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు నోటి ఆరోగ్యం, నోటి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించి, టూత్ బ్రష్ లో టూత్ పేస్టులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. శేషారెడ్డి , ఇతర వైద్యులు, టి. ఇ. ఐ. సి సిబ్బంది, హెడ్ నర్స్ లు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :మండలంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అన్నారు. గురువారం దేవరాపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వాలాబు పంచాయితీలో రూ. 8 కోట్ల 30 లక్షలతో అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపాదికన చేపట్టి గిరిజన కళ్ళల్లో ఆనందం చూసామన్నారు. అలాగే చింతలపూడి పంచాయతీలో వీరభద్రపేట గ్రామానికి రూ.84 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో కేవలం ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. తప్ప, ఆ పనులు ఏవి మండలంలో పూర్తి కాలేదు అన్నారు. బోడిగరువు, నేరళ్లపూడి రోడ్డు కేవలం మట్టి నరిపారు తప్ప, పని ఏమి జరగలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ రోడ్డుపనులు పూర్తి చేస్తుందన్నారు. రానున్న నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వంతో ఎన్నో అభివృద్ధి పనులు జరగనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కోమర బాబురావు, తారువ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి సూర్యారావు(సురేష్), అల్లు శ్రీనివాసరావు, దేవరాపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్లె దేముళ్ళు, ముక్తు ఈశ్వరరావు, బందారు శ్రీరామ్ మూర్తి, రామునాయుడు, అక్కునాయుడు, పాల్గొన్నారు.



# అంగన్వాడీవర్కర్లు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం మండలం లోని 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు తొలి విడతగా గా. 20-03-25 నుండి 29-03-25 25 పోషిం బి పరాడి భీ శిక్షణ ఇవ్వడం ఇరుగు తుందని అంగన్వాడి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమం 6:6 "వప్పు పిల్లలను మాస్ ఇన్ఫర్మేషన్ 3:6 పిల్లలకు ఆధారగీలా (క్రింద ఆట పాట కింద ప్రత్యేకంగా శిక్షణ కల్పించారు ఈ. కార్యక్రమంలో రావికమతం ఐసీడీఎస్ సుపర్వైజర్లు అనిత, శ్రీదేవి పాల్గొన్నారు.

# 27న దేవరాపల్లి ఎంపీపీ ఎన్నిక



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : దేవరాపల్లి ఎంపీపీ ఎన్నికకు ఈ నెల 23న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎంపీడీవో ఏం.వి.సువర్ణరాజ్ గురువారం తెలిపారు. అలాగే ఎంపీపీ ఎన్నిక 27న ఉదయం 10 గంటలకు నామినేషన్ల ప్రక్రియ, 12 గంటల లోపు నామినేషన్లు స్క్రూటినీ, తుది జాబితా ప్రకటించడం, మధ్యాహ్నం ఒంటిగంట లోపు విత్ డ్రా లు, కాండిడేట్ ని ప్రకటించడం జరుగుతుందన్నారు. ఇది ఇలా ఉండగా తొలిత ఎంపీపీగా కిలపర్తి రాజేశ్వరి తన పదవికి రాజీనామా చేయడంతో, అప్పటి పరిస్థితులను బట్టి ఆ పదవి వైస్ ఎంపీపీ గా కొనసాగిన ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి దక్కింది. ఈనెల 27న జరగనున్న ఎంపీపీ ఎన్నికలో ఈ ఎంపీపీ పదవి ఎవరికి అలంకరించనుందో ఎదురు చూడాల్సి ఉంది.

# వరకట్న దహానానికి మరో మహిళ బలి?

ప్రమాదవసత్తు భావన పడిందని భర్త కుటుంబీకులు?

వరకట్న దహానానికి బలైందంటూ మృతురాలి కుటుంబీకులు.?

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: అనకాపల్లి జిల్లాలో హిజ్రా ఘటన మరవక ముందే మరో ఘటన చోటుచేసుకుంది.వరకట్న దహానికి ఓ అభలా ( ప్రైవేట్ పాఠశాలలు పాధ్యాయురాలు ) కుసుమ (25) బలైపోయింది. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం పరిధిలోని కొన్నూరు పాలెం గ్రామంలో ఈనెల 18న చోటు చేసుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కుసుమ మంచినీటి బావిలో పడిపోయి వివాహిత చనిపోయిందని ప్రచారం చేశారంటూ అంటూ మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు.వివాహిత ను భర్త అన్యాయంగా కట్నం కోసం చంపేశాడు అంటూ మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు.మృతురాలు బంధువులు రాకముందే ఖననం చేసేందుకు భర్త బంధువులు ప్రయత్నాలు చేయడంపై మృతురాలు కుటుంబీకులు అనుమానాలు నిజమవుతున్నాయంటూ ఆరోపిస్తున్నారు.మృతురాలు బంధువులు ఆందోళన చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించారు.హిజ్రా పోస్టుమార్టం అనంతరం మృతురాలు కుసుమ (25) మృతదేహానికి పోస్టుమార్టం చేసినట్లు తెలిసింది.కసింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదుచేసిడిసిపి శ్రావణి పర్యవేక్షణలో దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నాటు సారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: నాటు సారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుండి నాటు సారా నివారణపై రెవెన్యూ, అటవీశాఖ, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నాటు సారా తయారీ దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సూచించారు. నాటు సారా నివారణకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని తెలియజేసారు. గ్రామ మండల స్థాయి, డివిజన్ స్థాయిలో ప్రత్యేకాధికారులను నియమిస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నాటు సారా నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. తయారీ దారులు గ్రామస్తులు నివారణకు సహకరించకపోతే నాటు సారా తయారు చేసే గ్రామాలకు ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని గ్రామస్తులకు వివరించాలన్నారు. సారా తయారీని విడిచి పెట్టిన తయారీ దారులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బెల్లం సరఫరా దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. సారా తాయారు చేసే గ్రామాలను ఎ. కేటగిరీగాను, తాయారీ, పంపిణీ చేసే గ్రామాలను బి కేటగిరీ గ్రామాలుగాను, సారా వినియోగించే గ్రామాలను సి కేటగిరీగాను విభజించాలన్నారు. అటువంటి గ్రామాలపై దాడులు చేసి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. నాటు సారా వినియోగంపై కలిగే నష్టాలను చెడు ప్రభావాన్ని వినియోగదారులకు వివరించాలన్నారు. గ్రామాలలో పూర్తి స్థాయిలో సారా తాయారీ, వినియోగం లేదని అధికారులు చర్చించి సారా రహిత గ్రామంగా ప్రకటించాలని చెప్పారు. సారా తయారీపై 14405 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలన్నారు.అనంతరం నవోదయం ప్రచార రథాన్ని ప్రారంభించారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి మాదిరిగానే నాటు సారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సారా తయారీ చేసే కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుజిత్ సింగ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ పి.నాగ రాహుల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని. ఎక్సైజ్ ఎన్ ఐలు, పర్చువల్గా రంపచోడవరం వె ఓ కె. సింహచలం, పాడేరు ఐటిడి ఏ ఇన్చార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, డివిజనల్ ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.



5

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం 21-3-2025


# షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరుగు మహాధరణ జయప్రదం చేయండి

## గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రక్షణ పోరాట కమిటీ పిలుపు సిపిఎం





కే .కోటపాడు అస్త్రం ప్రతినిధి: గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సుగర్ ఫ్యాక్టరీ రక్షణ కమిటీ పిలుపు యాత్ర చేపట్టింది. అందులో భాగంగా కె.కోటపాడు భాగంగా మేడిచర్ల, రా%శీ%గల నాయుడుపాలెం, పైడం పేట, మల్లం పాలెం, చౌడువాడ, గుల్లిపెల్లి, గో%శీ%డు పాలెం, గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి, గండి నాయన బాబు, మండల ప్రజా సంఘాలు కన్వీనర్ ఎర్ర దేవుడు రైతులను రైతు సంఘాల ప్రతినిధులను కలిసి శుక్రవారం ఉదయం 10 గంటలకు గోవాడ సుగర్ ఫ్యాక్టరీ దగ్గర జరుగు మహాధర్నాలను చెరుకు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నారు, ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మన షుగర్ ఫ్యాక్టరీ ని,మనమే కాపాడుకోవాలని, నష్టాలు పేరు చెప్పి చౌకగా కొట్టేయడానికి కూటమి ప్రభుత్వం పెద్దలు గెద్దలు లాగా చూస్తున్నారని, చెరుకు బకాయిలు 35 కోట్లు వెంటనే చెల్లించాలని, ప్రస్తుతం మరమ్మతులకు వెంటనే28కోట్లు, ఫ్యాక్టరీ ఆధునీకరణకు 350 కోట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు, ఎన్నికల ముందు సీఎం రమేష్ , నాకు ప్రధాని మోడీ వద్ద బాగా పలుకుబడి ఉంది దాని వలన 200 కోట్లు తీసుకొస్తానని హామీ ఇచ్చి ఇ%శీ%తవరకు కనబడలేదనీ. మాడుగుల చోడవరం ఎమ్మెల్యేలు ఈ మధ్యకాలంలో జరుగు అసెంబ్లీ సమావేశాల్లో మన ఫ్యాక్టరీ ఆధునీకరణ గురించి గానీ చెరుకు బకాయిల గురించి గానీ నోరు మెదపకుండా రైతులు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజానికం ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలకు బాగా బుద్ధి చెప్పారనీ. మన సుగర్ ఫ్యాక్టరీని కాపాడుకొనుటకు చెరుకు రైతులు అందరూ 21న జరుగు మహా ధర్నాని జయప్రద చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతులు ఎస్ రామనాయుడు, పైల ముత్యాల నాయుడు, బండారు ముచ్చపాత్రుడు, బండారి వెంకన్న పాత్రుడు, దొక్కా ముత్యాల నాయుడు, బి. లచ్చన్న పాత్రుడు పాల్గొన్నారు.



## ఎస్సీ రెల్లి కులాలనుచిన్న చూపు చూడవద్దు

### రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలి

కే కోటపాడు అస్త్రం ప్రతినిధి: కె.కోటపాడు రెల్లి వీధిలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు వడ్డాది కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఎస్సీ రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలని,ఎస్సీ వర్గీకరణలో రెల్లికులస్తులకు తీరని అన్యాయం జరిగిందన్నారు, ఎస్సీ వర్గీకరణ ద్వారా అయినా అన్ని రంగాల్లో అణగారిన రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ వాటా పెంచి సామాజిక సమన్యాయం చేస్తారని ఆశిస్తే ఒక శాతం మాత్రమే కేటాయించి అన్యాయం చేశారన్నారు. వర్గీకరణ కమిషన్ మంత్రులు కమిటీ, మరోసారి పునరాలోచన చేసి రెల్లిలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలని , మాలలకు 6.5% మాదిగలకు 7.5% రిజర్వేషన్ కేటాయించి అభివృద్ధి నోచుకుని రెల్లిలకు 1 శాతం రిజర్వేషన్ మాత్రమే కేటాయించడం అన్యాయమని తమకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని కోటేశ్వరరావు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి కోటేశ్వరరావు,భూపతి త్రినాథ్, భూపతి అప్పలరాజు, వడ్డాది శ్రీను, వడ్డాది నరసింహమూర్తి, భూపతి గణేష్, భూపతి మోహన్ రావు, కోటయ్య పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం సాగుపై వార్షిక ప్రణాళిక: డీపీఎం లచ్చన్న





చీడికాడ అస్త్రం ప్రతినిధి: ప్రకృతి వ్యవసాయ సాగుపై వార్షిక ప్రణాళిక రూపొందించడం ద్వారా రైతులకు మేలు చేకూరుతుందని ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం సిహెచ్ లచ్చన్న తెలిపారు డిపిఎం సిహెచ్ లచ్చన్న తెలిపారు.అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం. చీడికాడ మండల%శీ%లోని వెలుగు కార్యాలయంలో డిఆర్డిఏ, వ్యవసాయ శాఖ, ఏపీ సీఎన్ ఎఫ్ శాఖలకు ప్రకృతి వ్యవసాయ విభాగ అధికారి డిపిఎం సిహెచ్ లచ్చన్న ఆధ్వర్యంలో -2025-2026 సంవత్సరానికి గాను ఖరీఫ్ వార్షిక ప్రణాళిక వార్షిక ప్రణాళిక తయారు చేయలనే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో ఉన్న రైతుల పంటలు సరళి విధానం గురించి చర్చించారు. చీడికాడ మండలంలో ఉన్నప్రతి గ్రామంలో రైతులందరూ 365 రోజులు భూమిని కప్పి ఉంచాలనేటటువంటి ప్రణాళిక చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులందరూ మే నెల నుంచి తొలకరి వర్షలు పడే సమయంలో రైతులందరూ తన భూములలో పిఎండిఎస్ నవధాన్యాలు సాగు విధానం చేయాలని తెలిపారు. ఈ నవధాన్యాలు విధానంలో 30 రకాల విత్తనాలు వేయడం వల్ల భూమికి కలిగేటటువంటి ప్రయోజనాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి సిహెచ్ లచ్చన్న, చర్చ్ డివిజన్ వ్యవసాయ అధికారి ఏడిఏ ,చీడికాడ మండల ప్రజా పరిషత్ అధికారి వి హేమ సుందర రావు, వెలుగు ఏపీఎం,చీడికాడ మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, ఎన్ ఎఫ్ ఏ నాగమణి, ఎం టి ఎల్ సంగీత్ రెడ్డి, వెలుగు సీసీలు, వివో ఏలు, యూనిట్ ఇన్చార్జీలు, ఐ సి ఆర్ పి, ఎంఎస్ ఓ బీస్ పాల్గొన్నారు.

## కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన సీఈఓ





కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: పంచాయతీల ఆదాయ మార్గాలపై కార్యదర్శులు దృష్టి సారించాలని జెడ్పి సీఈవో పి. నారాయణ మూర్తి ఆదేశించారు. గురువారం సీఈవో స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డుల నిర్వహణ మరింత మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రాజేంద్రపాలెం సచివాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రస్తుతం జరుపుతున్న పి4, వర్క్ ఫ్రం హోం, ఎన్ పిసిఐ , సిటిజన్ ఈ-కేవైసీ మొదలగు సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రాజేంద్రపాలెం లో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి తద్వారా సంపద సృష్టిస్తూ పంచాయతీకి ఆదాయం సమకూరేల చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. సింగవరంలో గల జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని సందర్శించి అతిథి గృహ మరమ్మతులకు 20 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ కు నివేదించడం జరిగిందన్నారు. మరమ్మత్తు పనులు నిమిత్తం ఉత్తర్వులు జారీ చేసిన తదుపరి నాణ్యతతో అతిథి గృహాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని స్థానిక పంచాయతీరాజ్ ఏఈ ని జడ్పీ సీఈఓ ఆదేశించారు. కొయ్యూరు, సింగవరం గ్రామాల్లో గల త్రాగునీటి పథకాలను పరిశీలించారు. రోజువారి ట్యాంక్ నిర్వహణ కార్యకలాపాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించారు. తరచూ వేసవికాలంలో కొయ్యూరు గ్రామానికి త్రాగునీటి ఎద్దడి సంభవిస్తున్న విషయాన్ని తెలుసుకుని రాజేంద్రపాలెం గ్రావిటీ పథకం ద్వారా వచ్చే నీటిని గ్రామ అవసరాలకు పోను గ్రామస్తులతో మాట్లాడి మిగిలిన నీటిని కొయ్యూరు గ్రామానికి సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ప్రసాద్ ను సీఈఓ నారాయణమూర్తి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్, జడ్పిటిసి వారా నూకరాజు మండలంలో నెలకొన్న పలు సమస్యలను సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. మండలానికి జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొయ్యూరు మండలాన్ని ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ సీఈఓ ను ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది సాలువాతో సత్కరించారు.

## బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ ఈ వో పీ ఆర్ డి



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల ఇంచార్జ్ ఈవోపీఆర్డిగా జామి అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల 27 పంచాయతీల్లో ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలని ప్రజలకు సూచించారు. మండలంలో రూ.92.25 లక్షలు ఇంటి పన్ను లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ. 53 లక్షలు రికవరీ అయింది అన్నారు. ఈనెల 31 లోగా ఇంటి పన్నులు చెల్లించాలని, అలా చెల్లించిన వారికి పంచాయతీరాజ్ సెక్షన్ 60 ప్రకారం నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్రలో భాగంగా హరిత రాయబారులకు ప్రజలు సహకరించి తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని సూచించారు. వాటర్ సమస్యలకు 7660922382 నెంబర్లో సంప్రదించాలని అన్నారు. 24 గంటల్లోగా వాటర్ సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. వీధి కొళాయిలకు మోటర్లు బిగిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మహాధర్నా విజయవంతం చేయాల్సిందిగా గ్రామాల్లో ప్రచార రథంతో రైతు సంఘాల ప్రచారం



చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఈ నెల 21న జరుగు మహాధర్నాకు కార్మికులు, రైతులు, వ్య.కా.లు ధర్నా జయప్రదం చేయవలసిందిగా చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో చెరకు రైతులను ప్రచార రథం తో కలసిన గోవాడ ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ, ఏ. పి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిష్టు పార్టీ, రైతు సంఘం నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ సహకార రంగంలో రాష్ట్రంలోని అన్నింట అగ్ర పదానంగా నిలిచిన గోవాడ సుగర్స్ మన ఫ్యాక్టరీ అని, కష్టకాలంలో మనమే కాపాడుకోవాలని నమ్మ బలికిన స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, కూటమి నాయకులు నిద్రావస్థ నటిస్తూ, కార్మికులు కర్షకులను మోసం చేస్తున్నారని తెలియజేశారు. లంచాలు కు అలవాటు పడినషుగర్ ఫ్యాక్టరీ ఎండి సాంకేతిక లోపాలు పేరుతో క్రషింగ్ నిలుపుదల చేస్తూ క్రషింగ్ తాత్సారం చేస్తున్నారన్నారు. గతంలో గోవాడ సుగర్స్ 5,00,000 ఎం. టి. పైగా క్రషింగ్ చేసేదని, ప్రస్తుతం 1,00,000 ఎం.టి. వరకు క్రషింగ్ చేయగలమని, రైతులను, కార్మికులను మోసం చేస్తున్నారని తెలిపారు.సకాలంలో కట్టింగ్ ఆర్డర్లు ఇవ్వకు%శీ%డగ ఫీల్డ్ సిబ్బంది పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అన్నింట లాభాల బాటలో ఉండే గోవాడ సుగర్స్ ను ప్రైవేటు పరం చేసేందుకు కార్మికులను కర్షకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం చేయాలని కూటమి ఎమ్మెల్యేలు, జనసేన నేతలు ఉవ్విళ్ళు ఊరుతున్నారన్నారు. గౌరీ పట్నం, లక్ష్మీపురం, జన్నవరం, నరసయ్యపేట, గాంధీ గ్రామాల్లో ప్రచారం చేస్తూ రేపు జరుగు ధర్నా కు తరలి రావాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, నాగిరెడ్డి సత్యనారయణ, శివ పాల్గునారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం 21-3-2025

## కె జి.బీ.వీ.ల్లో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం

చోడవరం అస్త్రం ప్రతినిధి : కె.జి.బి.వి. లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశానికి, 7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీ కు బాలికలు నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్ర శిక్ష ఎస్.పి.డి బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాధలు, బడి బయట పిల్లలు, డ్రాప్ అవుట్స్ (బడి మానేసిన వారు), ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, మైనారిటీ, బిపిఎల్ శ్రేణులకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలియజేశారు. దరఖాస్తులను హెచ్ టి టిపిఎస్ // ఏపీకేజీబీవీ. ఏపీ సిఎఫ్ఎస్. ఇన్ సైట్ ద్వారా పొందవచ్చునని తెలియజేశారు.


## 22లోగా బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలో బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు తెలిపారు . ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో గురువారం ఆయన మాట్లాడుతూ దేవరాపల్లి మండలానికి 91 యూనిట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వం గరిష్ఠంగా 50 శాతం రాయితీ అందిస్తుందన్నారు. దేవరాపల్లి మండలానికి కార్పొరేషన్ రుణాలకు కోటి 74 లక్షలు రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఆన్ లైన్ లో ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .

## కేజీబీవీ లో దరఖాస్తులు ఆహ్వానం

### ప్రత్యేక అధికారిని పరిమళ



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రం లోని కేజీబీవి విద్యాలయం లో 2025 - 2026 కు గానూ దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రత్యేక అధికారిని పరిమళ తెలిపారు.6వ తరగతిలో 40,7వ తరగతిలో 2, 8వ తరగతి లో 1, తొమ్మిదవ తరగతలో లో 1,10వ తరగతలో 8 సిట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం లో 40 సీట్లు, ఇంటర్ రెండవ సంవత్సర లో ఎంపీసీ 1 ఖాళీగా ఉన్నాయని తెలిపారు.2025 మార్చి 22 నుండి 2025 ఏప్రిల్ 11 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఆటో యూనియన్ వర్కర్ల నిరసన



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: ఆటో యూనియన్ వర్కర్లు నిరసన రవాణా శాఖ కార్యాలయం నందు నిర్వహించవలసిన వాహనాల ఫిట్నెస్ చెకింగ్ ను జిల్లా కేంద్రంలో నిర్వహించడం సరైనది కాదు అని కొవ్వూరు ఆటో డ్రైవర్లు ఆందోళన చెందారు. ఇటీవల కొవ్వూరు పట్టణంలో ఉన్న రవాణా శాఖ కార్యాలయం లో నిర్వహించే వాహనాల ఫిట్నెస్ చెకింగ్ రాజానగరం కు తరలించడం పట్ల కొవ్వూరులో ఆటో డ్రైవర్లు నిరసన చేపట్టారు. బస్టాండ్ సెంటర్ నుండి కొవ్వూరు పట్టణ పుర వీధుల గుండా ఆర్డీవో కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయం నందు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ జీవనం గడుపుతున్న ఆటో డ్రైవర్ తన ఆటో ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి రోజులు తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితులు నేడు కొవ్వూరు పట్టణంలో నెలకొన్నాయని కొవ్వూరు పరిసర ప్రాంతాల్లో వేలాదిమంది వాహనదారులు పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో వాహనాలు ఫిట్నెస్ చేయించుకునే వారని మార్చి 14 నుండి వాహనాల ఫిట్నెస్ చెకింగ్ రాజానగరం తరలించడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన చెందారు కొవ్వూరు పరిసర ప్రాంతాల నుండి 30 నుండి 50 కిలోమీటర్లు దూరం ఉంటుందని అంత దూరం వెయ్య ప్రయాసలు పడి వెళ్లిన అక్కడ ఫిట్నెస్ చెకింగ్ జరగకపోతే ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని దయచేసి అధికారులు కొవ్వూరు రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్నెస్ చెకింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం సుందర బాబు, కొవ్వూరు ఆటో యూనియన్ నాయకులు ఏసారపు శ్రీను, పాలంగి రాజు, రాజేంద్ర, పాతాళ శ్రీనివాస్, బోసి బాబు, డోల కొవ్వూరు, కొవ్వూరు పట్టణంలో నా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వాల్మీకి,బోయల్ని మా జాతిలోకి కలపొద్దు

## మీ కులాలలో కలుపుకొండి:ఆదివాసీ పార్టీ



చింతపల్లి అస్త్రం ప్రతినిధి: వాల్మీకి,బోయల్ని మా జాతిలోకి వద్దు,మీ కులాలలో కలుపుకొండని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సూచించారు.అనాదిగా అడవుల్లోనే బ్రతుకుతున్న ఆదివాసీల జీవితాలను ప్రభుత్వాలు ప్రశాంతంగా ఉండనివ్వడం లేదని,1950 జనవరి 26వ తారీఖున రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత నుండి ఏదో ఒక కులాన్ని తీసుకొచ్చి గిరిజన జాబితాలో కలుపుతూనేఉన్నారు.రాజ్యాంగం అమల్లోకి వచ్చిననప్పుడు దేశంలో ఉన్న ఆదివాసీలలో 200 ఉపజాతులుండగా ఏదో కులాన్ని గిరిజన జాబితాలో కలపడం వల్ల నేడు 700 పై చిలుకు ఉపజాతులు ఉన్నాయని,1950 జనవరి 26 నాటికి గిరిజన రిజర్వేషన్ 4 శాతం ఉండగా వేరే వేరే కులాలను గిరిజన జాబితాలో కలుపుతూ గిరిజన రిజర్వేషన్ 6 శాతం చేసారు, కానీ ఈ 6 శాతం రిజర్వేషన్ కూడా ఎవరైతే వేరే కులాలనుండి కలపబడ్డారో వారే అనుభవించడంజరుగుతుందని,నిజమైనా ఆదివాసీలకు నష్టం జరుగుతుందని,వేరే కులాల నుండి గిరిజన జాబితాలో కలిపినవారు ఒక ఎత్తు అయితే గిరిజన ఆడపిల్లలను గిరిజనేతరులు పెళ్లి చేసుకుని,గిరిజనుల పేరుతో కొంతమంది,గిరిజనులతో సంబంధమే లేకుండా మరికొంతమంది బోగస్ గిరిజనులు గిరిజన రిజర్వేషన్ ను ఉపయోగించుకొంటున్నారు. దీనివల్ల నిజమైన ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతోందని,పాలకులు ఆలోచించాలని,అంతే కానీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం వల్ల అమాయక ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతోందని,ఆంధ్రప్రదేశ్ లో గిరిజన జనాభా సుమారు 28 లక్షల మంది ఉండగా 50 లక్షల మంది పై చిలుకు వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలిపితే,గిరిజన జాబితాలో వాల్మీకి బోయల్ని కలిపినట్లు కాదని, గిరిజనులను వాల్మీకి బోయల్లో కలిపినట్లు ఉంటుందని,తోడేళ్ళ మందలోకి మేకల్ని కలిపితే ఏ విధంగా తోడేళ్ళు మేకల్ని చంపుతాయో ఆ విధంగా ఆదివాసీల పరిస్థితి ఉంటుందని,వేరే కులాలలో ఉన్న వెనకబడిన ప్రతి కులం గిరిజన హోదా కోరుకోవడం మామూలైపోయిందని,అదే 15 శాతం రిజర్వేషన్ ఉన్న దళితులలో కలపని ఎవరూ అడగరు, ఒకవేళ కలిపిన దళితులు ప్రభుత్వాలనే మార్చేస్తారనే భయం ఉందని,గతంలో 2017 డిసెంబర్ 2 న తెదేపా ప్రభుత్వం,2023 మార్చి 25 న వైయస్సార్ సిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు.ఇది ముమ్మాటికి ఓట్లు కోసమేనని,కానీ,ఏ ఆదివాసేతర రాజకీయ పార్టీ కూడా వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలిపొద్దని మాట్లాడక పోవడం బాధాకరం.అంటే ఏ ఆదివాసేతర రాజకీయ పార్టీ కూడా ఆదివాసీల పక్షాననిలబడదా,తెదేపా,వైయస్సార్ సిపి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే ఆయా పార్టీలలో ఉన్న ఆదివాసీ ఎమ్మెల్యేలు మాట్లాడలేకపోవడం బాధాకరం.ఎదురు తిరిగితే మరోసారి టికెట్ ఇవ్వరనే భయంతోమాట్లాడలేకపోతున్నారు,రెండోసారి టిక్కెట్ ఇచ్చిన ఉపయోగంలేదన్న విషయం ఓడిపోయిన తర్వాత ఆదివాసీ ఎమ్మెల్యేలకుతెలుస్తుంది.ప్రస్తుతం వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తమ పలుకుబడిని వారి కులం కోసం ఉపయోగిస్తున్నారు,ఆదివాసీ ఎమ్మెల్యేలు,కూటమి నాయకులు ఆదివాసి జాతి కోసం ఏం చేస్తారో నని ఆదివాసీలు ఎదురు చూస్తున్నారని,భారత్ ఆదివాసీ పార్టీ ఆదివాసీల పక్షాన నిలబడి పోరాడుతుందని,భారత్ ఆదివాసీ పార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోత్ పార్లమెంటులో ఉన్న 47 మంది గిరిజన ఎంపీలతో పాటు మిగతా ఎంపీలతో, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో, రాష్ట్రపతితో కలిసి వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపొద్దని కోరుతారని రాజబాబు తెలిపారు.



## జరెల పంచాయితీ లో ప్రజా చైతన్య యాత్ర

ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గురువారం బోడ్డగోది, మంచంరాయి, మండిభ గ్రామాలకు ఇంటింటికి వెళ్లి సమస్య అడిగి తెలుసుకోవడం జరిగిందనీ సిపిఎం మండల కమిటీ సభ్యులు వంతల లైకోన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి వి టి జి లకు పిఎం జన్మన్ గృహాలు కు పదిలక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలి, పెండింగ్ లో ఉన్న బిల్లును తక్షణమే చెల్లించాలనీ, (జనరల్ ) ఇతర తెగల వారికి కూడా పీఎం జన్మన్ ఇల్లును 10 లక్షల కేటాయించాలన్నారు, బొడ్డగొంది నుంచి మంచంరాయి వరకు రోడ్డు, సి సి రోడ్లు డ్రైనేజీలు మంజూరు చేసి నిర్మాణం చేయాలన్నారు, కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు కావస్తున్న ఒక రేషన్ కార్డు గాని పింఛను గాని కొత్తవి మంజూరు చేయలేదన్నారు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టలు ఇవ్వాలని, మంచినీటి సమస్య,రోడ్లు సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయని యెడల ప్రజలతో ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీసా కమిటీ సభ్యులు వి, జీలమందు వి నాగేష్ గ్రామ నాయుడు, పి దాస్సో,పి మెట్ట, పి జంతి పుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 21, 22 తేదీల్లో పి 4 గ్రామ సభలు ...



చోడవరం అస్త్రం ప్రతినిధి : మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఈ నెల 21 22వ తేదీలలో పి 4 గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి. ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వర్ణ ఆంధ్ర సాధన దిశగా -జీరో పావర్టీ సాధన - పేదరిక నిర్మూలన కార్యక్రమం నందు భాగముగా ప్రభుత్వ ఆదేశములు ప్రకారము పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ - పార్టీసిపేషన్ ( పి -4) సర్వే ప్రతి గ్రామ పంచాయతీ ల యందు నిర్వహించి పూర్తి చేయబడినదని తెలిపారు. అధికారులు ఉద్యోగులు చేసిన సర్వే వివరములు గ్రామసభ కు తెలియ పర్చి, ఆమోదము పొందవలసినదిగా ప్రభుత్వ ఆదేశములు, జిల్లా కలెక్టరు వారి ఆదేశములు ప్రకారము చోడవరం మండలము నందు 32 గ్రామ పంచాయితీల యందు గ్రామసభలు నిర్విహిస్తున్నట్లు తెలియజేశారు.

# గంటల వ్యవధిలో హిజ్రా హత్య కేసు ఛేధింపు

## నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




కశింకోట అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: హిజ్రాను అతి దారుణంగా హత్య చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకొని గంటల వ్యవధిలోని కేసును ఛేదించిన పోలీసులను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘటనకు సంబంధించి ఎస్పి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.2025 మార్చి18న, వీఆర్ఓ నుండి సమాచారం తీసుకున్న కశింకోట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అతని బృందం కలిసి బయ్యవరం గ్రామంలోని అండర్ బ్రిడ్జ్ వద్దకు వెళ్ళారు. అక్కడ వారు ఒక మహిళ నడుము నుండి కింద భాగం మరియు ఆమె కుడి చేయి కనుగొన్నారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి ఇతర సీనియర్ అధికారులు పై విషయం తెలిసిన గంటలో సంఘటనా స్థలాన్ని సందర్శించి సదరు నేర స్థలం వివరంగా పరిశీలన చేసినప్పుడు అది మహిళా శరీరం అని, ఆమె చేతి గాజులు, కాళ్ళ మెట్లు, ఒక టాటూ గుర్తు ఉన్నట్లు గుర్తించారు. తదుపరి పై విషయమై పోలీస్ శాఖ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయగా సదరు శవంను దీపుఏ దిలీప్ కుమార్ (వయస్సు సుమారుగా 35 సంవత్సరాలు), ట్రాన్స్‌జెండర్ గా గుర్తించినారు. తరువాత, విచారణలో హత్య చేసిన నిందితుడు దుర్గ ప్రసాద్ఏ బన్ని గా నిర్ధారించారు. బన్ని మరణించిన దీపు తో గత నాలుగు సంవత్సరాలుగా సంబంధంలో ఉన్నాడనీ, మృతురాలి క్యారెక్టర్ పై అనుమానం ఉండి మరియు నిందితుడు రెండవ వివాహం చేసుకోవాలనే ఉద్దేశ్యం కూడా ఉండి, మృతురాలి ఆభరణాలు కూడా పొందాలనే ఆశతో ఆమెను క్రూరంగా చంపి, అనంతరం ఆమెను ముక్కలుగా కోసాడు. మరణించిన వ్యక్తి అన్ని శరీర ముక్కలను పోలీసులు క్షణాల్లో ఛేదించారు. నిందితుడు 2025 మార్చి 19న సాయంత్రం 18:30 గంటలకు కశింకోట మండలంలోని విసన్నపేట గ్రామం వద్ద పట్టుబడ్డాడు. మృతురాలి లక్షణంపై అనుమానం, నిందితుడి రెండవ వివాహం ఉద్దేశ్యం, మృతురాలి ఆభరణాలు కోసం హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు.మృతురాలి, నిందితుడి సెల్ ఫోన్లు.సంఘటన స్థలంలో నుండి నిందితుడి డబ్బు బట్టలు. మృతురాలి ఆభరణాలు. పోలీసుల స్వాధీనిపరచుకున్నారన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూఈ దురదృష్టకర ఘటనలో హత్యకు గురైన దీపు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే హిజ్రా సమాజానికి నిందితుడికి కఠిన శిక్షల పడేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కేసులో సీనియర్ పోలీస్ అధికారులు సూచనలు సలహాలతో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో పోలీసులు 8 బృందాలుగా ఏర్పడి గంటల వ్యవధిలోనే సంచలనం సృష్టించిన హత్య కేసును ఛేధించాయని, 8 దర్యాప్తు బృందాలను, సీసీటీవీ కెమెరాలు, టవర్ డంప్, క్లూస్ టీం, కల్వర్టు లు, నిందితుడిని అరెస్ట్ చేసిన బృందాన్ని ఈ కేసు దర్యాప్తులో భాగం పంచుకున్న అధికారులను అభినందించారు.ఈ మీడియా సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కసింకోట ఇన్స్పెక్టర్ ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.